

# నవభూమి

## తెలంగాణ అనుబంధం

10 సెప్టెంబర్,2024 మంగళవారం పేజీలు:8

www.epaper.navabhoomi.in




## భారీ వర్షాలతో తెలంగాణకు

# తీవ్ర నష్టం

- కూలిపోయిన, దెబ్బతిన్న వారికి ఇందిరమ్మ ఇండ్లు
- ప్రతి కుటుంబానికి రూ.16,500 ఆర్థిక సహాయం
- మృతుల కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లుతో పాటు రూ. 5 లక్షల సహాయం
- వరద ముప్పునకు గురైన ప్రతి ఎకరానికి రూ. 10 వేల ఆర్థిక సహాయం
- తడిచిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాం..రైతును ఆదుకుంటాం
- యుద్ధప్రతిపాదికన తాత్కాలికంగా రహదారుల మరమ్మతులు
- డాక్యుమెంట్స్ కొట్టుకుపోయాయని ఆందోళన చెందొద్దు
- ప్రతి పోలీసు స్టేషన్లో ఫిర్యాదుల కోసం ప్రత్యేక కౌంటర్
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**హైదరాబాదు, సెప్టెంబర్ 9, నవభూమి ప్రతినిధి -** తెలంగాణ వ్యాప్తంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల ప్రభావంపై గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సూచన మేరకు రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోమవారం సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో ముఖ్యమంత్రిగారి సలహాదారులు శ్రీ వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీమతి శాంతి కుమారి, విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అరవింద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్, వ్యవసాయ, పంచాయితీరాజ్, విద్యుత్, విద్యా, రోడ్లు, హౌసింగ్, ఇరిగేషన్ అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఆయా శాఖలకు సంబంధించి ఎంత నష్టం జరిగింది, ఎన్ని నిధులు కావల్సిన అంశాలపై పకడ్బంధిగా అంచనా వేయాలని సూచించారు. కేంద్రానికి పంపవలసిన నివేదికలలో పొందుపరచవలసిన అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి తయారు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే వరద ప్రాంతాలలో ఎనుమరేషన్ కూడా పక్కాగా జరగాలని సూచించారు. ఆయా శాఖల పరంగా జరిగిన నష్టాన్ని ఈ సందర్భంగా అధికారులు మంత్రిగారికి వివరించారు. వరద ప్రభావిత ప్రాంతాలలో యుద్ధ ప్రతిపాదికన బాధితులకు సహాయమందించాలని మంత్రి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బాధితులకు ఈ ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని ఎవరూ ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చివరి బాధితుని వరకు సహాయం అందిస్తామని ప్రకటించారు.

**మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షలు, ఇందిరమ్మ ఇల్లు**

భారీ వర్షాలు, వరదలకు రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని 33 జిల్లాలను వర్షాప్రభావిత జిల్లాలుగా ప్రకటించామని తెలిపారు. భారీ వర్షాల వల్ల రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 33 మంది మృతి చెందారని ఇందులో ప్రధానంగా ఖమ్మంలో 6 మంది, కొత్తగూడెంలో 5 మంది, ములుగులో 4 మంది, కామారెడ్డిలో ముగ్గురు, వనపర్తిలో ముగ్గురు చనిపోయారని అధికారులు మంత్రిగారికి వివరించారు. మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయంతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాన్ని కూడా అందచేయాలని అధికారులను మంత్రిగారు ఆదేశించారు.

**ఇండ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు:**

ఇటీవల కురిసిన వర్షాలు, వరదల వల్ల రాష్ట్రవ్యాప్తంగా వేలాది ఇండ్లు పూర్తిగా పాక్షికంగా కూలిపోయాయి. వీటిని వెంటనే గుర్తించి బాధితులకు రూ. 5 లక్షల రూపాయలతో ఉచితంగా ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్లను ఆదేశించారు. ఇందుకు సంబంధించి ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని సూచించారు.

**ప్రతి కుటుంబానికి రూ.16,500:**

వర్షాలలో దెబ్బతిన్న ప్రతి ఇంటికీ రూ.16,500 చొప్పున సహాయం అందిస్తున్నామని తెలిపారు. ఎలాంటి అవినీతి, అక్రమాలకు ఆస్కారం లేకుండా వరద సహాయం పూర్తిగా ఆన్లైన్ ద్వారానే బాధితుల అకౌంట్లోకి జమ చేస్తున్నామని వెల్లడించారు. వరద సమయంలో గౌరవ ముఖ్యమంత్రిగారు వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించినప్పుడు కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించారని, అయితే జరిగిన నష్టాన్ని చూసి మానవతా ధృక్పథంతో రూ.16,500 కి పెంచినట్లు వెల్లడించారు. ఈ సహాయాన్ని ఈరోజు నుంచే బాధితులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**ఎకరానికి రూ.10 వేల ఆర్థిక సహాయం:**

రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ శాఖ ప్రాథమిక అంచనాల ప్రకారం లక్షలాది ఎకరాల పంట నష్టం వాటిల్లినట్లు అధికారులు మంత్రిగారికి తెలిపారు. వరద ముప్పుకు గురైన ప్రతి ఎకరానికి రూ.పదివేల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. దాదాపు తెలంగాణ వ్యాప్తంగా 358 గ్రామాలు వరద ముప్పుకు గురి కాగా, దాదాపు 2 లక్షల మంది ప్రభావితం అయినట్లు తెలిపారు.

# ఉల్లంఘనులపై వేటే!

- అన్ని రకాల అతిక్రమణలపై కఠిన చర్యలు
- ఇప్పటికే గ్రేటర్‌లో 7 వేలకుపైగా సస్పెన్షన్లు

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** ట్రాఫిక్ ఉల్లంఘనులపై పూర్తి స్థాయిలో కొరడా ఝుళిపించేందుకు రవాణా శాఖ సిద్ధమైంది.

దాదాపు 90శాతం వరకు రోడ్డు ప్రమాదాలకు మానవ తప్పిదమే కారణం కావడంతో మరింత కఠినంగా ట్రాఫిక్ నిబంధనల అమలుకు సిద్ధమవుతోంది. ప్రస్తుతం డ్రంకెన్ డ్రైవ్, నిర్లక్ష్య పూరిత డ్రైవింగ్ తదితర కొన్ని ఉల్లంఘనలకు మాత్రమే లైసెన్సులను సస్పెండ్ చేస్తున్నారు. సిగ్నల్ జంపింగ్, ట్రిపుల్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా డ్రైవింగ్, ఓవర్ స్పీడ్ లాంటి వాటికి చలానాలతో సరిపెడుతున్నారు. ఇక నుంచి ఇలాంటి ఉల్లంఘనలపైనా ఉదాసీనత ఉండకూడదని రవాణా శాఖ భావిస్తున్నట్లు తెలుస్తోంది. గతేడాది హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి పరిధిలో 16,649 మంది లైసెన్సులను సస్పెండ్ చేశారు. ఈ ఏడాది ఇప్పటివరకు గ్రేటర్‌లోని మూడు జిల్లాల పరిధిలో 7,565 లైసెన్సుల సస్పెన్షన్‌కు రవాణా శాఖ నిర్ణయించింది. ఇందులో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులే అధికం. ఇతర కొన్ని ఉల్లంఘనలకు చలానాలు రాస్తున్నా.. కొందరు వాహనదారుల్లో మార్పు కనిపించడం లేదు. దీంతో అన్ని రకాల ట్రాఫిక్ నిబంధనలు పాటించనివారి లైసెన్సులు 3-6 నెలల పాటు సస్పెండ్ చేయనున్నారు. దీంతో వాహనాలు నడిపే అవకాశం కోల్పోతారు. లైసెన్సు సస్పెన్షన్ సమయంలో వాహనాలు నడిపితే కేసులు నమోదుచేయనున్నారు. లైసెన్సులు సస్పెండ్ చేస్తే.. విదేశాలకు వెళ్లే యువతకు నష్టమే.



## సొసైటీల్లో లేకున్నా

# పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు

- రాష్ట్ర మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి వెల్లడి

**కుత్బుల్లాపూర్-నవభూమిప్రతినిధి:** హౌసింగ్ సొసైటీలు, అక్రిడియేషన్లతో సంబంధం లేకుండా అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు అందించేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు.తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శిగా నియమితులైన కలుకూరి రాములు పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమాన్ని సోమవారం బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కె.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి జర్నలిస్టు వృత్తి ధర్మాన్ని పెంపొందించుకుంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు కె.విరాహత్ అలీ,



హెచ్‌యూజే అధ్యక్షుడు శిగ శంకర్‌గౌడ్, రాంనారాయణ రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

# బూరుగుపల్లిలో ఘనంగా సేవాలాల్ సేన 10వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మంచిర్యాల జిల్లా భీమారం సెప్టెంబర్ 09 (నవభూమి):** భీమారం మండల కేంద్రంలోని బూరుగుపల్లి గ్రామంలో మంచిర్యాల జిల్లా సేవాలాల్ సేనా అధ్యక్షులు గుగ్లోత్ మల్లేష్ మరియు సేవాలాల్ సేనా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజ్మీరా తిరుపతి నాయక్ అధ్యక్షతన భీమారం మండలం బూరుగుపల్లి లో సేవాలాల్ సేనా 10వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటు జెండా ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దరావత్ శంకర్ నాయక్, మండల అధ్యక్షులు భూక్యా మోతిలాల్ నాయక్, మరియు భూక్యా లక్ష్మణ్,దరావత్ రాములు నాయక్,ఇస్లావత్ గణేష్,రాజు నాయక్,తిరుపతి నాయక్,వినోద్ నాయక్,పాల్గొన్నారు.

# గ్రామంలో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్యక్రమం





**మంచిర్యాల జిల్లా జైపూర్ సెప్టెంబర్ 09 ( నవభూమి ):** మండల కేంద్రంలోని ఇందారం గ్రామాన్ని సందర్శించి గ్రామంలో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించిన గణపతి, మండల ప్రత్యేక అధికారి / జిల్లా ముఖ్య కార్యనిర్వాహణ అధికారి, గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని, నీరు నిల్వ లేకుండా చూడాలని, దోమలు ఈగలు ద్వారా ప్రజలు వ్యాధుల భారిన పడే అవకాశం ఉన్నందున ఫాగింగ్ చేయించాలని పంచాయితీ కార్యదర్శికి సూచించడం జరిగింది. గోదావరి ఖని వద్ద గోదావరి నది ఉధృత్తిని పరిశీలించి, ప్రజలు ఎవరు కూడా గోదావరి వైపు వెళ్లకుండా ఇంట్లోనే ఉండేలా చూడాలని, అత్యవసరం అయితే తప్ప ప్రజలు బయటికి రావద్దని సూచించారు. సీఈవో వెంట డిప్యూటీ . డిఈ ఆర్డబ్ల్యూఎస్ విద్యాసాగర్, మండల పంచాయితీ అధికారి శ్రీపతి బాపు రావు, పంచాయితీ కార్యదర్శి ఏ.సుమన్ మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుల కుటుంబానికి ఆర్థిక సహాయం

**గార్ల, నవభూమి, సెప్టెంబర్ 9:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం పురుషోత్తాయి గూడెం సమీపంలోని ఆకేరు వరద నీటి ప్రవాహం లో కొట్టుకో పోయి మృతి చెందిన కుటుంబానికి తెలంగాణ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ 25 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సోమవారం అందించారు.కారేపల్లి మండలం గంగారం తండాకు చెందిన నూనావత్ మోతీలాల్, యువ శాస్త్రవేత్త అశ్విని వరద నీటిలో మునిగి మృత్యు వాత విషయం పాఠకులకు విదితమే

# సిపిఎం పార్టీకి, మహిళా ఉద్యమానికి తీరని లోటు

- సావిత్రమ్మ కుటుంబానికి అండదండగా ఉంటాం
- వైకుంఠధామంలో సంతాప సభలో ఎమ్మెల్యే మురళి నాయక్
- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి. నాగయ్య
- రాష్ట్ర రిజిస్ట్రార్ల సంఘం అధ్యక్షులు అరికోట్ల రవి







**మహబూబాబాద్ జిల్లా బ్యూరో నవభూమి-** అన్యాయానికి గురైన మహిళలకు అండదండగా నిలిచిన సూర్ణపు సావిత్రమ్మ మృతి పార్టీకి తీరని లోటని ఆమె కుటుంబానికి సిపిఎం అండదండగా ఉంటుందని ఎమ్మెల్యే డాక్టర్ ముఖ్య మురళి నాయక్, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జీ నాగయ్య అన్నారు. సోమవారం మహబూబాబాద్ లో సావిత్రమ్మ అంత్యక్రియలు వైకుంఠధామం లో నిర్వహించగా సాదుల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సంతాప సభలో వీరు మాట్లాడారు. సావిత్రమ్మ అంత్యక్రియలో పాల్గొనడానికి వచ్చిన అక్క చెల్లెలు అందరి కళ్ళు చెమ్మగిల్లాయని అన్నారు తనకు తోడబుట్టిన చెల్లెలు లాగా ఉన్న సావిత్రమ్మ మృతి తనని కలచి వేసిందని నాగయ్య కన్నీటిపర్యంతమయ్యారు. సావిత్రమ్మ కుటుంబం తో తనకు సన్నిహిత్యం ఉందని అన్నారు భార్యను కోల్పోయిన బాధలో ఉన్న సోమయ్య మనోని బరం తో ఉండాలని అన్నారు సావిత్రమ్మ కొడుకు కోడలు కూతుర్లు అల్లుళ్ల బాధ వర్ణనాతీతమన్నారు సోమయ్య గుండె దిటవ్ చేసుకొని కుటుంబం కోసం నిలవాలని అన్నారు మనుషులకు చావు అని వార్యం అయినప్పటికీ సావిత్రమ్మ మృతి ప్రజలను తీవ్రంగా కలిసి వేసిందని అన్నారు సాయంత్రం ఒక ఇంటికి ఇల్లాలే కాకుండా పార్టీకి పార్టీలోని కుటుంబ సభ్యురాలిగా కలిసిమెలిసి మెలిగారని పార్టీ పోరాటంలో మమేకం అయ్యారని కొనియాడారు. పార్టీ పోరాటాలలో మహిళలకు అండగా నిలిచే ఉద్యమాలలో తనను భాగస్వామ్యం చేయాలని ప్రతినిత్యం పార్టీలో చర్చిస్తుందని అన్నారు. పార్టీ అన్నా ప్రజా పోరాటాలు ఉన్న ఆమె ఎనలేని గౌరవమని ఇష్టమని అన్నారు సావిత్రమ్మ మృతి సిపిఎం పార్టీకి తీరని లోటు అని అన్నారు ఆ లోటును తీర్చలేనప్పటికీ ఆ కుటుంబానికి అండదండగా ఉంటామని అన్నారు సావిత్రమ్మ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపి జోహార్లు అర్పించారు. ఎంఎల్ఏ డాక్టర్ భూక్య మురళి నాయక్ మాట్లాడుతూ మహిళా నాయకురాలు సుర్ణపు సావిత్రమ్మ మృతి మహిళా లోకానికి తీరని లోటు అన్నారు ఆమె అకాల మరణం తన కుటుంబాన్ని కలచివేసింది అని అన్నారు ఆమె కుటుంబంతో తమకు రెండు దశాబ్దాల అనుబంధం ఉందని అన్నారు. తన భార్య ఉమా మురళి నాయక్ మున్సిపల్ చైర్మన్ గా పనిచేసిన కాలంలో వైస్ చైర్మన్ గా ఉన్న సువర్ణ సోమయ్య సావిత్రమ్మ దంపతులు రాజకీయంగా పరిపాలనపరంగా అండదండగా నిలిచారని అన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో నడిపించడంలో మా కుటుంబం చేదోడు వాదోడుగా పని చేశారని అన్నారు మున్సిపల్ పరిపాలన వ్యవహారంలో సలహాలు సూచనలు ఇవ్వడంలో సోమయ్య కుటుంబం ముందు ఉన్నారని అన్నారు. సావిత్ర మ మృతి మహిళా లోకానికి తీరని లోటు అని అన్నారు తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నాలుగైదు సార్లు తన కలిశారని ఎంతో సంతోషంగా ఉన్నారని అన్నారు రాష్ట్ర రిజిస్టర్ సంఘం జిల్లా అధ్యక్షులు హరికోట్ల రవి మాట్లాడుతూ మరణం అనేది అందరికీ అనివార్యం అయినప్పటికీ ఆకస్మిక మరణాలు మనుషులను కృంగదీస్తాయని కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తాయని అన్నారు తనకు ఎంతో సాన్నిహిత్యం ఉన్న ఆ కుటుంబానికి తాను చేదోడువాదుడుగా ఉంటానని అన్నారు ఐద్వా జిల్లా కార్యదర్శి గాడి పల్లి ప్రమీల మాట్లాడుతూ సావిత్రమ్మ లేని లోటు జీర్ణించుకోలేకపోతున్నామని అన్నారు ఆమెతో ప్రజా పోరాటాలు పాల్గొన్న జ్ఞాపకాలు మరిచిపోలేని అన్నారు ఆమె కుటుంబంతో ఐద్వ 30 ఏళ్లుగా విడదీయలేని సంబంధం ఏర్పరచుకుందని అన్నారు సావిత్రమ్మను మరువలేక పోతున్నామని ఆమె ఆశయ సాధన కోసం పని చేస్తామని అన్నారు.

**అంతిమయాత్రలో పాల్గొన్న నేతలు**

అంతిమయాత్రలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్, టిఆర్ఎస్, సిపిఐ సిపిఎం వివిధ ప్రజా సంఘాలు, ఉద్యోగులు పట్టణంలోని వివిద వర్గాల ప్రజలతో పాటు సిపిఎం నేతలు జి నాగయ్య సాదర శ్రీనివాస్ నున్న రాజ్యలక్ష్మి, కందనూరికవిత, తాడిపల్లి ప్రమీల, తప్పెట్ల స్కైలాబ్, ఎం చుక్కయ్య, నల్లిగంటి రత్నమాల, వేలూరు ఉప్పలయ్య, ఆకుల రాజు, గునిగంటి రాజన్న, అల్వాల వీరన్న, కందునూరి శ్రీనివాస్, శెట్టి వెంకన్న, భానోత్ సీతారాం, సమ్మెట రాజమౌళి, గుడ్డల రామ్మూర్తి, కుర్ర మహేష్, కుంట ఉపేందర్, సిపిఐ జిల్లా కార్యదర్శి విజయసారథి, మున్సిపల్ చైర్మన్ రామ్ మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, గణపురం అంజయ్య, యాళ్ల మురళీధర్ రెడ్డి, డోలి సత్యనారాయణ, డోలి లింగు బాబు, గుగ్గిల పీ రయ్య, కొండ్రు ఎల్లయ్య, హరి నాయక్, రిటైర్డ్ తాసిల్దార్ యాదగిరి, మార్నేని రఘు అంబాల శివ, గౌని వెంకన్నల తో పాటు అంతిమయాత్రలో వేలాదిగా పాల్గొని నివాళులు అర్పించారు

# బాలుడు తరుణ్ కుటుంబానికి జర్నలిస్టుల అండ





**కురవి సెప్టెంబర్ 9 నవభూమి:** కురవి మండలకేంద్రంలో ఇరవైరోజుల క్రితం తండ్రిని, నిన్న నానమ్మను కోల్పోయి పసితనంలోనే వారిద్దరికీ తలకొరివి పెట్టిన గుడిమళ్ళ తరుణ్ కుటుంబాన్ని టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ పరామర్శించారు. గుడిమళ్ళ భద్రయ్య చిత్రపటం వద్ద నివాళులు అర్పించి, తిండిగింజలు కూడా లేక పేదరికంతో సతమతమవుతున్న ఆ..కుటుంబపరిస్థితిని చూసి చలించిపోయి అప్పటికప్పుడు 25కేజీల బియ్యాన్ని తెప్పించి యూనియన్ పక్షాన అందజేశారు.టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ వెంట దాడులనియంత్రణకమిటీ జిల్లా కో-కన్వీనర్ బేతమల్లు సహదేవ్, కురవి మండలఅధ్యక్షులు గుంటి సురేష్, మండలప్రధానకార్యదర్శి ప్రమోద్ నాయక్, సీరోలు మండల ప్రధానకార్యదర్శి మద్ది వీరన్న, యూనియన్ బాధ్యులు గండమాల అశోక్, రోశయ్య, ఆమెడ నాగరాజు, పిడమర్తి ఉపేందర్, కాకి వెంకట్ రెడ్డి, నాగేశ్వరరావు, స్థానిక ప్రముఖులు దడిగల రవి, బూర్గుల కృష్ణ తదితరులు ఉన్నారు.

# ప్రమాదవశాత్తు పాలవాగులో పడి వ్యక్తి మృతి



**మందమర్రి సెప్టెంబర్ 9 నవభూమి:** తాగిన మత్తులో ప్రమాదవశాత్తు పాలవాగులో పడి మందమర్రి ప్రాణహిత కాలనీకి చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తి మృతి చెందిన సంఘటన పట్టణంలో చోటు చేసుకుంది.మృతుని భార్య రమాదేవి ఇచ్చిన ఫిర్యాదు వివరాల ప్రకారం, ఉగాది శ్రీనివాస్ గత కొద్ది రోజులుగా తాగుడికి బానిసై తాగిన మత్తులో అప్పుడప్పుడు కింద పడిపోయేవాడని,పాలవాగు దగ్గర్లో గల మైసమ్మ ఆలయాన్ని శుభ్రం చేస్తూ, అప్పుడప్పుడు అక్కడే ఉండేవాడని తెలిపారు.ఆదివారం మధ్యాహ్నం ఇంటి నుండి వెళ్లిపోయాడని,సోమవారం ఉదయం వరకు శ్రీనివాస్ ఇంటికి రాకపోవడంతో ఎప్పుడు ఉండే మైసమ్మ గుడి దగ్గరికి వెళ్లి చూడగా గుడి పక్కన తన భర్త చెప్పులు గొడుగు కనిపించాయని తెలిపారు. తన భర్త తాగిన మత్తులో ప్రమాదవశాత్తు వాగులో పడి చనిపోయినట్లు గుర్తించి, వాహనదారుల సహాయంతో డయల్ 100 కి కాల్ చేసి వివరాలు వెల్లడించగా పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకుని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కారు, బైక్ ఢీ... ఒకరు మృతి



**పాపన్నపేట సెప్టెంబర్09, నవభూమి:** కారు బైక్ ఢీకొని ఓ యువకుడు మృతి చెందిన సంఘటన పాపన్నపేట మండల పరిధిలోని ఎల్లాపూర్ శివారులో చోటుచేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్, కుటుంబీకుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. హవేలీ ఘనపూర్ మండల పరిధిలోని చౌట్లపల్లి గ్రామానికి చీమల గణేష్ (28) ప్రైవేటు వాచ్ మెన్ గా పనిచేస్తున్నాడు. ఆదివారం సాయంత్రం లక్ష్మీనగర్ ఐసీఐసీఐ బ్యాంక్ వద్ద వాచ్ మెన్ విధులు నిర్వహించేందుకు ద్విచక్ర వాహనంపై వస్తున్న క్రమంలో ఏడుపాయల కమాన్ వైపు నుండి మెదక్ వెళుతున్న కారు ఎల్లాపూర్ శివారులో ఎదురుగా ఢీ కొనడంతో ద్విచక్ర వాహనం పై ఉన్న గణేష్ కింద పడి తీవ్ర గాయలయ్యాయు.స్థానికులు గమనించి వెంటనే పాపన్నపేట పోలీసులకు సమాచారం అందించారు.పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని చికిత్స నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ నుండి మెరుగైన చికిత్స కోసం గాంధీకి తరలిస్తుండగా అర్ధరాత్రి సమయంలో మార్గమధ్యలో మృతి చెందాడు.మృతుడి తండ్రి సిద్దయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

# పెద్ద గంగారంలో వైద్య శిబిరం, పేరూరు వైద్యాధికారి రహిల్

**వాజేడు సెప్టెంబర్ 9 నవభూమి :-** మండలంలోని పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పెద్ద గంగారంలో సోమవారం ప్రాథమిక వైద్యాధికారి రహిల్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. 48 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి జ్వరం దగ్గు, జలుబు, కిల్లనొప్పులు ఉన్న వ్యక్తులకు తగు మందులు అందజేశారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ తిరుపతి, ఏఎన్ఎం సుమ,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు



# తెలంగాణ దండోరా మహబూబ్ నాగర్ జిల్లా కమిటీ ఎన్నిక

- జిల్లా అధ్యక్షులుగా గంగారం భీమ్ రాజు మాదిగ ఎన్నిక,,తెలంగాణ దండోరా రాష్ట్ర యువసేన అధ్యక్షుడు తుంగ శ్యామ్ మాదిగ ఎన్నిక
- తెలంగాణ దండోరా సంఘంలోకి జాయినింగ్ అయిన వారికి నియామక పత్రం అందజేస్తున్న మీసాల రామన్న మాదిగ.





**వీపనగండ్ల సెప్టెంబర్ 10 నవభూమి** బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు అండగా తెలంగాణ దండోరా సంఘం అండగా ఉంటుందని, తెలంగాణ దండోరా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మీసాల రామన్న మాదిగ తెలిపారు. సోమవారం నాడు జడ్చర్ల పట్టణ కేంద్రంలోని విలేకరుల సమావేశంలో మీసాల రామన్న మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణను రాష్ట్రాలు చేసుకునే అధికారాన్ని సుప్రీంకోర్టు కల్పించిందని, రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు తక్షణమే ఎస్సీ వర్గీకరణ చేసి, విద్య ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశం అనంతరం తెలంగాణ దండోరా కమిటీని ఎన్నుకున్నారు. మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడిగా గంగారం భీమ్ రాజ్ మాదిగ, మహబూబ్ నగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అనుపాటి మహేష్ మాదిగ, తెలంగాణ దండోరా యువసేన రాష్ట్ర అధ్యక్షుడు తుంగ శ్యామ్ మాదిగ, మహబూబ్ నగర్ జిల్లా ఉపాధ్యక్షుడు సత్తెర్యపు రాజు మాదిగ, మరియు కృష్ణయ్య, మధు, నరేష్, సురేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోని వారికి మీసాల రామన్న కండువా కప్పి, నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దండోరా వర్కింగ్ ప్రెసిడెంట్ కల్మూరి రాములు మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంతటి గోపి మాదిగ, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పంట, ఇండ్లకు నష్టపరిహారం ప్రభుత్వ ఇవ్వాలి

- సిపిఐ కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్



**వీపనగండ్ల సెప్టెంబర్ 10నవభూమి-** పంట, ఇండ్ల నష్టపరిహారం చెల్లింపులో ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తోందని సిపిఐ కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ అన్నారు. వీపనగండ్ల మండలం బొల్లారం చౌరస్తాలో విలేకరులతో మాట్లాడారు. భారీ వర్షాలకు వరినాట్లు కొట్టుకు పోయి, ఇండ్లు కూలిపోయి, రోడ్లు కుంటలు తెగిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం పంటలు, ఇండ్లు, ఆస్తుల నష్టం గురించి ఇప్పటికి పూర్తి వివరాలు సేకరించలేదన్నారు. ఇండ్లు కూలిపోయి నిరాశ్రయులైన వారికి తక్షణ సహాయం ఇంతవరకు అందించలేదన్నారు. 33% పంట నష్టపోతేనే నష్టపరిహారం ఇస్తామని ప్రభుత్వం పెట్టిన నిబంధన సడలించాలన్నారు. నష్టపోయిన ప్రతి గుంట పొలానికి పరిహారం ఇవ్వాలన్నారు. ఎకరాకు రూ.25000 నష్టపరిహారం ఇవ్వాలని, కూలిన ఇంటికి తక్షణ సహాయంగా రూ. 25000 ఇవ్వాలని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. తెగిపోయిన రోడ్లు, బీమా, కే ఎల్ ఐ కాలువలు మరమ్మత్తు చేపట్టాలన్నారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను పాక్షికంగా మాత్రమే అమలు చేసిందన్నారు. నెలకు 2500 కోసం మహిళలు ఎదురుచూస్తున్నారన్నారు. 200 యూనిట్ల విద్యుత్తుకు బిల్లు చాలామందికి మాఫీ కాలేదన్నారు. చాలామంది రైతులు రుణమాఫీ కాక బ్యాంకులు, సింగిల్ విండోల చుట్టూ తిరుగుతున్నారని, వెంటనే పరిష్కరించాలన్నారు. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి 17వ తేదీ వరకు జరిగే తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రమేష్, వంక గోపాల్, బొల్లారం గ్రామ శాఖ కార్యదర్శి చలమారెడ్డి, మండల కమిటీ సభ్యుడు ఎం కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు

- కాళోజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన పేరూరు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు



**వాజేడు సెప్టెంబర్ 09 నవభూమి :-** ప్రముఖ ప్రజా కవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవం పేరూరు ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి నారాయణ మాట్లాడుతూ కాళోజీ గురించి పుట్టుక నీది చావు నీది బతుకంతా దేశానిది అని మనిషి ధర్మాన్ని ఏలెత్తి చాటిన గొప్ప మానవత వాది కాళోజి అని అన్నారు. తన రచనల ద్వారా సమాజాన్ని చైతన్యవంతం చేస్తూ నిరంకుశ పాలకులను నిలదీసిన ప్రజా కవి కాళోజి శిరస్మనీయుడని, పాఠశాల విద్యార్థులకు అనేక విషయాలు తెలియజేశారు కాలోజీ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ భాష దినోత్సవంగా జరుపుకోవడం ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పాఠశాల ఉపాధ్యాయులు స్టాఫ్ సెక్రటరీ నాగమణి,పి నర్సింగారావు,పిడి లక్ష్మీనారాయణ, నాగేంద్ర ప్రసాద్, మరియు డిప్యూటీ వార్డెన్ శ్రీను, పార్వతి, ఈశ్వర్ ,రవీంద్ర ప్రసాద్, యశోద,లక్ష్మీనారాయణ ,సాయి, పవన్ మరియు పాఠశాల బాల,బాలికలు పాల్గొన్నారు.



## నష్టపోయిన పంట వివరాల సేకరణ



**కురవి సెప్టెంబర్ 9 నవభూమి:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను వ్యవసాయ శాఖ అధికారి నర్సింహారావు సోమవారం పరిశీలించారు. క్షేత్రస్థాయిలో వెళ్లి నష్టం జరిగిన వివరాలు రైతులనడిగి తెలుసుకున్నారు. ఈ వివరాలు ప్రభుత్వం పంపిస్తామని ఆయన తెలిపారు. ఆయన వెంట ఈ కార్యక్రమంలో కురవి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్ రాజేందర్ కుమార్, రైతులు బుడమ రామన్న, కాట్యాల రాము, సముద్రాల ప్రకాష్, కార్యాల రాజన్న, డబ్బేడి శంకర్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల లక్ష్మయ్య, బుక్క నాగరాజు, కామిండల వీరన్న, దైద వీరయ్య, కానుగంటి వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన వృద్ధురాలిని బంధువులకు అప్పగింత

### మానవత్వం చాటుకున్న వాజేడు ఎస్సై ఆర్ హరీష్





**వాజేడు సెప్టెంబర్ 9 నవభూమి :-** మండల కేంద్రంలో జగన్నాథపురం గ్రామంలో గుడిసెలో వృద్ధురాలు( 70) వర్షానికి వణుకుతూ ఉండగా గమనించిన స్థానికులు వాజేడు పోలీసుస్టేషన్ కు సమాచారం అందజేశారు విషయం తెలుసుకున్న వాజేడు ఎస్సై ఆర్ హరీష్ సిబ్బందితో కలిసి వెళ్లి వృద్ధురాలకుదుప్పటి అందజేసి, ఆహారం మంచినీళ్లు అందించారు. వృద్ధురాలు వివరాలు తెలుసుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఆళ్లపల్లి గ్రామానికి చెందిన అబ్బు మహాలక్ష్మి అని వివరాలు తెలిపింది వివరాలు తెలుసుకొని బంధువులకు సమాచారం అందించారు. వృద్ధురాలును బంధువులకు అప్పగించినందుకు బంధువులు మండల గ్రామస్తులు వాజేడు ఎస్సై హరీష్ కు అభినందనలు తెలియజేశారు.

## పక్కదారి పడుతున్న రేషన్ బియ్యం

### లబ్ధిదారులకు ఇచ్చిన బియ్యాన్ని తిరిగి కొనుగోలు చేస్తున్న వైనం

**జన్నారం, నవభూమి:-** ప్రతినెల పేదలకు అందజేస్తున్న రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నాయి. లబ్ధిదారులకు ఇచ్చిన బియ్యాన్ని తిరిగి కొందరు రేషన్ దుకాణదారులు కొనుగోలు చేస్తూ అక్రమ వ్యాపారానికి తెరలేపుతున్నారు. ప్రభుత్వఓ ప్రతిష్టాత్మకంగా రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా ఎన్ని చర్యలు తీసుకుంటున్నప్పటికీ కొందరి అక్రమార్కుల వలన తిరిగి మళ్ళీ వాటినే 13 రూపాయలు 14 కొనుగోలు చేసి ఎక్కువ రేటుకు విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. సంబంధిత ఉన్నత అధికారులు స్పందించి రేషన్ బియ్యం అక్రమ రవాణా పై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

# సావిత్రక్క ఇక లేరు

- ఐద్వా పట్టణ అధ్యక్షురాలు సూర్ణపు సావిత్రమ్మ మృతి
- సిపిఎం సీనియర్ నేత సోమన్నకు సతీ వియోగం
- నివాళి అర్పించిన సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జీ నాగయ్య సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో నవభూమి–** అన్నా బాగున్నావా... అక్క ఎట్లున్నావ్.. తమ్మి కనిపిస్త లేవు.. చెల్లి ఏం చేస్తున్నావ్.. అన్నం తిన్నావా.. అందరూ బాగున్నారా.. పిల్లలు చదువుకుంటున్నారా.. అంటూ ఆప్యాయంగా పరికరించే ఆ గొంతు మూగపోయింది... అన్యాయానికి గురైన అతివలకి అండదండగా నిలిచే ఆ రూపం కనుమరుగవుతుంది.. పేదల పక్షపాతిగా అన్ని వర్గాల ప్రజలకు అండదండగా నాలుగు దశాబ్దాలుగా కమ్యూనిస్టు పోరాటాల మమేకమైన అయిన సుర్ణపు సావిత్రమై ఇక లేరు. ఆమె రూపం ఇక కనిపించేదని తెలిసిన మహిళలు పట్టణ ప్రజలు బోరున విలపించారు మహబూబాబాద్ జిల్లా కేంద్రమైనప్పటికీ పట్టణ ప్రజలందరికీ సురపరిచితురాలు పోరాటాలలో అగ్రస్థానంలో నిలిచే సావిత్రమ్మ గొంతు ఇక వినిపించదు అంటేనే సిపిఎం శ్రేణులు తల్లడిల్లుతున్నారు పేదలకు భూ పంపిణీ గుడిసెల పోరాటంలో నేనున్నా అంటూ రాత్రి పగలు వెన్నంటే నిలిచిన సావిత్రమ్మ ఇంకా లేదు అనే విషయాన్ని పట్టణ ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు మానుకోట పట్టణ రాజకీయాల్లో ఐదు దశాబ్దాలుగా అహర్నిశలు కృషి చేస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సిపిఎం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సుర్ణపు సోమయ్య సతీమణి సువర్ణపు సావిత్రమ్మ (54) అకాల మరణం చెందారు గత నాలుగు దశాబ్దాలుగా సిపిఎం పార్టీ నిర్వహించే అన్ని పోరాటాలలో మహిళా సంఘం పోరాటాలలో ఆమె అగ్రస్థానంలో నిలిచారు పార్టీ ఏ పిలుపు ఇచ్చిన ఆ పిలుపునిచ్చా తప్పకుండా పాటిస్తూ పోరాటాలలో అగ్రస్థానంలో ముందు వరుసలో నిలిచేవారు సావిత్రమ్మ భర్త సుర్ణపు సోమయ్య మహబూబాబాద్ మేజర్ గ్రామపంచాయతీకి రెండుసార్లు వార్డు కౌన్సిలర్ గా ఒకసారి ఉప సర్పంచ్ గా మహబూబాబాద్ మండల పరిషత్ ఎంపీటీసీగా జిల్లా కేంద్రమైన మహబూబాబాద్ మున్సిపాలిటీ కౌన్సిలర్గా రెండుసార్లు వైస్ చైర్మన్ బాధ్యతలు నిర్వహించారు ప్రస్తుతం మున్సిపల్ కౌన్సిలర్ గా సిపిఎం పార్టీ ఫ్లోర్ లీడర్ గా మున్సిపాలిటీలో బాధ్యత నిర్వహిస్తున్నారు సోమయ్య ఆరుసార్లు ప్రజాప్రతినిధులు గెలుపొందడంలో సావిత్రమ్మ కీలక పాత్ర పోషించారు ఆమె మృతి పట్ల సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ జిల్లా సిపిఎం నాయకులు ఘనంగా నివాళి అర్పించారు జీ నాగయ్య సాదుల శ్రీనివాస్ మృతదేహం పై ఎర్రజెండా కప్పి పూల మాలలు నివాళి అర్పించారు సావిత్రమ్మ మరణ వార్త వినగానే జిల్లా నలుమూలల నుంచి పట్టణ ప్రజలు వివిధ ప్రాంతాల నుంచి తండోపా తండాలగా తరలివచ్చి నివాళులర్పించారు ప్రజా ప్రతినిధులు జిల్లా అధికారులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రజాసంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి నివాళులు అర్పించారు సావిత్రమ్మ మరణ వార్త మానుకోట ప్రజలను తీవ్ర మనోవేదనకు ప్రధానంగా మహబూబాబాద్ పట్టణంలో పాత బజార్లో గుమ్మనూరు ప్రాంతానికి చెందిన ప్రజలకు వెన్నుదన్నుగా అండదండగా రాత్రి పగలు సేవలు అందించారు ఆ ప్రాంత ప్రజలు తమకు ఏ కష్టం వచ్చినా సావిత్రమ్మ తలుపు తట్టేవారు సహాయం కోరి వచ్చిన వారందరికీ నేనున్నానంటూ అభయ హస్తమించి ఆదుకునేవారు ఎంత కష్టం వచ్చినా సావిత్రి అక్కకు చెప్పుకుంటే తీరిపోతుంది అని ఆ ప్రాంత ప్రజలు భావించేవారు ఇంటికి ఎవరు వచ్చినా అల్పాహారం ఇచ్చి బాబులు అడిగి తెలుసుకునేవారు మహిళలకు పేదలకు అన్యాయం చేసిన వారు ఎంతటి వారైనప్పటికీ వారిని నిలదీసి ప్రశ్నించడంలో సావిత్రమ్మ ముందు ఉండేవారు పార్టీ జిల్లా రాష్ట్ర నాయకత్వం ఎవరు వచ్చినా సావిత్రమ్మను పేరు పెట్టి పిలిచి పలకరించేవారు పార్టీ తీసుకునే పోరాటాలు నిర్ణయాలలో ఆమె సలహాలు సూచనలు తప్పకుండా ఉండేది సావిత్రమ్మ మరణం పార్టీకి తీరని లోటు.

## ఎంపిడిఓ కార్యాలయంలో ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు

- తెలంగాణ యాసకు,బాషకు జీవం పోసిన మహనీయుడు కాళోజి నారాయణరావు.
- కాటారం ఎంపిడిఓ అడ్డూరి బాబు





**కాటారం,సెప్టెంబర్ 9 నవభూమి ప్రతినిధి:** కాటారం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో కాటారం ఎంపిడిఓ అద్దూరి బాబు కాళోజీ 108 వ జయంతి సందర్భంగా కాళోజీ నారాయణరావు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.పద్మవిభూషణ్ కాళోజీ నారాయణ రావు తెలంగాణ సాహిత్యానికి సాహితీ సమరానికి నిలువెత్తు నిదర్శనమని,తెలంగాణ యాసకు, భాషకు జీవంపోసి ప్రజా ఉద్యమాలకు ఊపిరి లూదిన మహనీయుడు కాళోజీ నారాయణరావు అని కాటారం ఎంపిడిఓ బాబు అన్నారు.కాళోజీ నారాయణరావు 108వ జయంతి వేడుకలను ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని అన్నారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ బాబు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుడిగా,సామాజిక ఉద్యమ కారునిగా,కవిగా తెలంగాణ సమాజానికి కాళోజీ చేసిన సేవలు ఎంతో గొప్పవని కొనియాడారు. అన్యాయం ఎక్కడ జరిగినా కాళోజీ గళమెత్తేవారని, అసమానతలు, దోపిడీ, నిరాదరణకు గురవుతున్న వారిలో ఆయన కలం చైతన్యాన్ని నింపిందని గుర్తు చేశారు.ముఖ్యంగా స్థానిక భాషకు ప్రాధాన్యతనిచ్చి ఎవరి వాడుక భాషను వారు రాయాలని,ఇతరుల భాషను అనుసరించే బానిస భావన పోవాలని,ఆయన తపించిన తీరుతో ప్రతి ఒక్కరిలో ఆత్మగౌరవం వెల్లుబికుతుందని అన్నారు.కాళోజీ కవితా సంకలనం 'నా గొడవ'లో ఆయన వ్రాసిన అనేక పద్యాలను ఆయన ఉటంకిస్తూ ఆయన కవితా శక్తిని,బావుకతను,పోరాట ప్రతిభను,తెలంగాణ తపనను గుర్తుచేసుకున్నారు.తెలంగాణ భాషకు,యాసకు,సాహిత్యానికి చేసిన కృషికి గుర్తుగా కాళోజీ జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందని వివరించారు. అంతటి మహనీయుడు తెలంగాణ గడ్డపై పుట్టడం మనందరికి గర్వకారణమని కొనియాడారు.ప్రజల గొంతుకగా జీవితాంతం బతికిన కాళోజీ చిరస్మరణీయులని,ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.కాళోజి లో ఉన్న ప్రశ్నించే తత్వాన్ని,ధైర్యాన్ని ప్రతీ ఒక్కరూ అలవర్చు కోవాల్సిన అవసరం ఉందని అన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి

- ఈనెల 17న అమరవీరుల సభ

**ఖమ్మం, నవభూమి సెప్టెంబర్ 9:** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 11 నుంచి 17 వరకు జిల్లాలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. వారోత్సవాల్లో భాగంగా ఈనెల 11న ఖమ్మల పాత బస్టాండ్ వద్ద గల గిరిప్రసాద్ విగ్రహం వద్ద నివాళులర్పించడం, చిమ్మపుడి, పాపటపల్లి గ్రామాల్లో కామ్రేడ్ రజబ్లీ విగ్రహం వద్ద నివాడులర్పించడం జరుగుతుందని పోటు ప్రసాద్ తెలిపారు. ఈనెల 13న ఖమ్మం రూరల్ మండలం యం.వెంకటాయపాలెం గ్రామంలో కామ్రేడ్ గంగవరపు శ్రీనివాసరావు విగ్రహం వద్ద నివాళులర్పించడం, తిరుమలాయపాలెం మండలం కొక్కిరేణిలో కామ్రేడ్ చానా వెంకటేశ్వరరావు విగ్రహం వద్ద, నేలకొండపల్లిలో కామ్రేడ్ కర్నాటి కృష్ణయ్య స్తూపం వద్ద, ముదిగొండ మండలం గోకినేపల్లిలో కామ్రేడ్ మచ్చా వీరయ్య, కామ్రేడ్ యర్రమనేని వెంకటనర్సయ్య స్తూపాల వద్ద నివాళులర్పించడం జరుగుతుందన్నారు. ఈనెల 14న చింతకాని మండలం పొద్దుటూరులో కామ్రేడ్ తాళ్లపల్లి రాములు విగ్రహం వద్ద ఇతర అమర వీరుల స్తూపాల వద్ద నివాళులర్పించడం జరుగుతుందన్నారు.

# టేకులగుడెంలో కొలువుదీరిన బొజ్జ గణపయ్య ఆలయం వద్ద అన్నదానం



వాజేడు సెప్టెంబర్ 9 నవభూమి :- వాజేడు మండలం టేకులగూడెం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ వరసిద్ధి వినాయకునికి ఐదు రోజులు భక్తి శ్రద్ధలతో పూజలు జరిపారు. వినాయకుని దగ్గర భక్తుల కొరకు అన్నదానం కార్యక్రమం టేకులగూడెం చలాక్ గ్రామానికి చెందిన యాలం రాంబాబు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి సుమారు 600 వందలకు మందికి అన్నదానం చేశారు. భక్తులకు గ్రామ ప్రజలకు అన్నదానం చేయడం నాకు ఎంతో గొప్ప వరమని, సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వాసం లక్ష్మన్ రావు,వాసం ఆనందరావు, కుర్శం దక్షిణామూర్తి,పూనమ్ సందీప్,వాసం మహేష్,వాసం పవన్,వాసం శ్రీకాంత్, కుర్సం,వాసం సందీప్,వాసం రవి, కోడె రవి, వాసం పాపరావు, కుర్సం సాంబయ్య తదితరులు పాల్గొన్నారు..

# జడ్పిహెచ్ఎస్‌లో తెలంగాణ భాషా దినోత్సవం,కాళోజీ జయంతి

## దన్వాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించిన ఉపాధ్యాయులు, విద్యార్థులు



**కాటారం, సెప్టెంబర్ 9 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ భాషా దినోత్సవం, కాళోజీ జయంతి ని పురస్కరించుకుని కాటారం మండలం లోని దన్వాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు,విద్యార్థులు కలిసి ఘనంగా నిర్వహించారు.తెలంగాణ భాష యాసల ప్రత్యేకతలను ప్రధాన ఉపాధ్యాయురాలు బి.శ్రీదేవి తెలియజేస్తూ కాళోజీ గారి సామాజిక సేవలను, వారి మాటలను ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ తెలంగాణ సంస్కృతి,భాషా నానుడిలను గౌరవించి అనేక ఉద్యమాలలో పాల్గొని చైతన్యం కలిగించారని ప్రసంగించారు.గడ్డం లక్ష్మయ్య ప్రసంగిస్తూ కాళోజీ గారి స్ఫూర్తి తో తెలుగుభాషా సాహిత్యాంశాలను గౌరవించి ముందు తరాలకు అందించాలని, "అన్యభాషలు నేర్చి ఆంధ్రమ్మురాదంచు సకిలించు తెలుగోడ చావవెందుకురా" అని అన్న కాళోజీ గారి పదునైన మాటలను గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, రాజబాబు,వెంకటేశ్వర్లు,శరత్ బాబు,లక్ష్మయ్య, సంధ్య,గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉమ,ప్రైమరీ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు గణపతి తదితరులు పాల్గొన్నారు.

# భక్తి, శ్రద్ధలతో నవరాత్రులు పూర్తి చేసుకోవాలి

## విహెచ్‌పి నేత పడకంటి కృష్ణ

**చొప్పదండి, సెప్టెంబర్ 9 (నవభూమి):** వినాయక నవరాత్రులను పురస్కరించుకుని చొప్పదండి మండలం లోని అన్ని వినాయక మండపాల్లో హిందూ బాంధవులందరు భక్తి, శ్రద్ధలతో నవరాత్రులను పూర్తి చేసుకోవాలని విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షుడు పడకంటి కృష్ణ కోరారు. వినాయక మండప నిర్వాహకులు మండప పరిసరాల్లో శుభ్రత పాటిస్తూ ఉత్సవాలు జరుపుకోవాలి. ప్రతి నిత్యం మహిళలను పాల్గొనేట్టు చేస్తూ తులసి పూజ, కుంకుమ పూజ, గోమాత పూజ చేయాలి. అన్నదానం నిర్వహించుకోవాలని, అదేవిధంగా భజన కార్యక్రమాలు నిర్వహిస్తూ నవరాత్రులు దిగ్విజయంగా భక్తి, శ్రద్ధలతో పూర్తి చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో మోలుమురి రమేష్, దూస రాము, దండె లింగన్న, ఎన్న%శీ% మునిందర్, సిరిపురం శ్రీనివాస్, దండె మహేష్, చల్ల అనుష్ తదితరులు ఉన్నారు.

# అర్హత ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ అందిస్తాం

- రైతులు అధైర్య పడవద్దు
- ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు



**కాటారం,సెప్టెంబర్ 9 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం లో సోమవారం రోజున విస్తృతంగా పర్యటించిన ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అనంతరం పత్రికా సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ అర్హత కలిగిన రైతులు అధైర్య పడవద్దని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లో అర్హత ఉన్న రైతులందరికీ రుణ మాఫీ అవుతుందని తెలిపారు.కొంత మంది ప్రతి పక్ష నాయకులు సాంకేతిక పరంగా బ్యాంక్ లలో ఏర్పడిన సమస్యలను అనువుగా చేసుకొని రాజకీయం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు.ఒక వైపు ప్రకృతి వైపరీత్యం తో ఏర్పడిన అధిక వర్షాలతో వరదలు వచ్చి రాష్ట్రానికి సంబంధించిన కొన్ని ప్రాంతాలలో పెద్ద ఎత్తున నష్టం జరిగిందని, స్వయానా ముఖ్య మంత్రి, మంత్రులు, ఎంఎల్ఏ లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు చేరువలో ఉంటూ సహాయక చర్యలు చేపట్టి వారిని ఆదుకునే కార్యక్రమం చేస్తున్నారని అన్నారు.ఎప్పుడు లేని విధంగా వరద సహాయ చర్యలకు సంబంధించి పెద్ద ఎత్తున ప్రాణ నష్టం కానీ ఆస్తి నష్టం కాకుండా అధికార యంత్రాంగం అప్రమత్తమై ప్రభుత్వ సూచనల మేరకు ఈరోజు ప్రాణ నష్టం ఆస్తి నష్టం పెద్ద ఎత్తున జరగకుండా ప్రయత్నం చేసిందన్నారు.ప్రాణ నష్టం జరిగిన కుటుంబాల కు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.గత ప్రభుత్వ హయం లో గత పది సంవత్సరాలలో వరదలు వచ్చిన పంటనష్టం జరిగిన ఇండ్లు కూలీ పోయిన ఒక్కసారి కూడా నష్ట పరిహారం అందించలేదని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడైనా పంట నష్టం వచ్చిన జిల్లా యంత్రాంగం తో పూర్తి స్థాయిలో సర్వే చేపించి పంట నష్ట పరిహారం చెల్లిస్తామని రాబోయే కాలంలో ప్రతి రైతు కి అండగా ఉంటామని తెలిపారు.అదే విధంగా ఇలాంటి విపత్తు సమయం లో సహాయక చర్యల్లో పాల్గొనక బదులు ఇలాంటి రాజకీయాలు చేయొద్దని ప్రతిపక్ష నాయకులకు తెలియజేశారు

# మోడల్ స్కూల్‌ను సందర్శించిన మంత్రి శ్రీధర్ బాబు

- విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలి.
- ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు





**కాటారం, సెప్టెంబర్ 9 నవభూమి ప్రతినిధి :** కాటారం మండలం లోని గంగారం మోడల్ స్కూల్ ను సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ తో కలిసి అకస్మాత్తుగా మంత్రి శ్రీధర్ బాబు సందర్శించారు.అనంతరం ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి పాఠశాలకు సంబంధించిన పలు మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని, మెను ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు.పాఠశాలకు సంబంధించిన ఏ చిన్న సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే సమస్యలు పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడుతూ అందరూ క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలని అధిరోహించాలని తెలిపారు.వారికి ఉన్నటువంటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యా సంస్థలను ప్రైవేటు విద్యా సంస్థల కంటే మెరుగ్గా తీర్చిదిద్దేలా ప్రభుత్వం అడుగులు వేస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు మెరుగు పరిచి ఉన్నతమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్,కాటారం తహసీల్దార్ నాగరాజు, అధికారులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు, మండలకాంగ్రెస్‌నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు

# ఆధ్యాత్మిక వాతావరణంలో పూజలు నిర్వహించుకోవాలి

- రామగుండం సిపి శ్రీనివాస్



**మంచిర్యాల సెప్టెంబర్ 9 నవభూమి:** ఆధ్యాత్మిక వాతావరణం లో గణేషుని పూజలు నిర్వహించుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ పేర్కొన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని చున్నం బట్టి వాడ లో అంజనీ పుత్ర రియల్ ఎస్టేట్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ గణనాధుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ గణేష్ నవరాత్రోత్సవాలు పూజలు ఆధ్యాత్మిక వాతావరణంలో, ప్రభుత్వ సూచనలకనుగుణంగా కొనసాగాలన్నారు. రియల్ ఎస్టేట్స్ సంస్థ చైర్మన్ గుర్రాల శ్రీధర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు గణేషుని ఆశీస్సులు కలగాలని కోరుతూ ఈ సంవత్సరం 14 అడుగుల విగ్రహం ఏర్పాటు చేశామని, లక్కీ డ్రా ద్వారా 111కిలోల ఉచిత లడ్డూవితరణ,నిత్యాన్నదానం భక్తులకోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ భాస్కర్, ఏసీపీ ప్రకాష్, సీఐలు బన్సిలాల్,అశోక్,అంజనీపుత్ర ఎండీ పిల్లి రవి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు సూరినేని కిషన్, సదానందం,డైరెక్టర్లు పాల్గొన్నారు.

# పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు



**కాటారం,సెప్టెంబర్ 9 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో పలు బాధిత కుటుంబాలను సోమవారం రోజున తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పర్యటించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. వివరాల్లోకి వెళ్తే కాటారం మండలం లోని దన్వాడ గ్రామంలో ఇటీవల మరణించిన పల్లె రాజవ్వ, తుల్సేగారి లింగయ్య, తుల్సేగారి సమ్మయ్య, గంగారం గ్రామానికి చెందిన మల్కాల సమ్మక్క, మల్కాల మహేష్,తెప్పేల బాలు రెడ్డి,పోటు సమ్మయ్య ల కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు

# మంత్రి శ్రీధర్ బాబును కలిసిన ఆదర్శనగర్ వాసులు



**కాటారం,సెప్టెంబర్ 9 నవభూమి ప్రతినిధి:** కాటారం మండలం దన్వాడ గ్రామం లోని మంత్రి స్వగృహం లో ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ను కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య తో కలిసి ఆదర్శనగర్ కాలని వాసులు మర్యాద పూర్వకంగా కలిసి పలు సమస్యలను వివరించడం జరిగింది.అట్టి సమస్యలు పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తానని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు కు ఆదర్శనగర్ కాలని వాసులు ధన్యవాదములు తెలిపారు.

# రుక్మాపూర్ జడ్‌పిహెచ్‌ఎస్‌లో కాళోజి జయంతి



**చొప్పదండి, సెప్టెంబర్ 9 (నవభూమి):** చొప్పదండి మండలంలోని రుక్మాపూర్ జెడ్ పి హెచ్ ఎస్ లో కాళోజి నారాయణరావు జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పసుపు నూరి శ్రీధర్ మాట్లాడుతూ కాలోజి నారాయణరావు సేవలను కొనియాడారు. నిజాం కాలంలోని రజాకారులపై, ఆంధ్ర పెత్తందారులకు వ్యతిరేకంగా రాసిన కవితలను తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కొరకై తాను చేసిన కృషిని కొనియాడారు. గట్టు శ్రీవాణి, సముద్రాల అంజయ్య ,సంఘంభట్ల సురేందర్, మాధవరపు శారద, బండపల్లి మల్లికార్జున్, సుంకే ఉమాదేవి, సీఆర్పీలు రమేష్ సురేందర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# బొల్లారం కొర్లకుంట గ్రామాలలో

# వైద్య శిబిరం ఏర్పాటు: డాక్టర్ హేమవర్ధన్





**వీపనగండ్ల సెప్టెంబర్ 10 నవభూమి** వీపనగండ్ల మండల పరిధిలోని బొల్లారం మరియు కొర్లకుంట గ్రామాలలో జ్వర వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని వైద్యులు డాక్టర్ హేమ వర్ధన్ తెలిపారు. గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడే అవకాశం ఉన్నందున వైద్య శిబిరం ఏర్పాటు చేసి జ్వరంతో బాధపడుతున్న వారి నుండి రక్త నమూనాలు సేకరించి తగిన జాగ్రత్తలు సూచనలు ఇస్తున్నామని వారు తెలిపారు. ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ఎవరికైనా జ్వరం వచ్చినట్టుగా అనిపిస్తే నిర్లక్ష్యం వహించకుండా వెంటనే గ్రామాలలోని ఉప కేంద్రాలలో లేదా మండల కేంద్రంలోని సామాజిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి చికిత్స చేయించుకోవాలని చెప్పారు. చేతులు శుభ్రం చేసుకుని ఆహార పదార్థాలను తినాలని సలహా ఇచ్చారు. వేడి కాచి చల్లార్చిన నీళ్లను మాత్రమే రాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి రాముడు, ఏఎన్ఎం గీత, మల్లీశ్వరి, మణెమ్మ మరియు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్09 (నవభూమి):** మంచిర్యాల జిల్లా భీమారం మండల కేంద్రం కాజిపల్లి వాసి డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ మాట్లాడుతూ యాదవ ముద్దుబిడ్డ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ ఎంపీ మందాడి అంజన్ కుమార్ యాదవ్ కుమారుడు రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కల్వరి అనాధ ఆశ్రమంలో అనాధ వయోవృద్ధులు మానసిక వికలాంగుల మధ్య కేక్ కట్ చేశారు. అనంతరం అన్నదానం మరియు ఫ్రూట్స్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కల్వరి అనాధ ఆశ్రమం మేనేజింగ్ డైరెక్టర్ కుమార్, తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు చెగొండ రాజన్న యాదవ్, మంచిర్యాల నియోజకవర్గ అధ్యక్షులు మారం రఘుయాదవ్,



చెన్నూరు నియోజకవర్గ కార్యదర్శి కేశవేణి సత్యనారాయణ యాదవ్, మందమర్రి మండల ఉపాధ్యక్షులు సందన వేణి మల్లేష్ యాదవ్, కార్యదర్శి చిట్టవేణి కొమరన్న యాదవ్, రాజబాబు యాదవ్, సొసైటీ ఉపాధ్యక్షులు చిల్ల రమేష్ యాదవ్‌నాయకులు పాల్గొన్నారు

# జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ యన్. విజయలక్ష్మి

**ఏనుకూరు, నవభూమి, సెప్టెంబర్ 9:** ప్రజా కవి, స్వాతంత్ర సమరయోధుడు కాళోజి నారాయణరావు దేశ ప్రజలందరికి ఆదర్శప్రాయుడని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ విజయలక్ష్మి అన్నారు. మండల పరిధిలోని మూల పోచారం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో కాళోజి నారాయణ రావు 110వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె కాళోజి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ భాషా దినోత్సవం జరుపుకోవడం నిజంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు గొప్పవరమని కొనియాడారు. సత్యగ్రహ ఉద్యమంలో పాల్గొని జైలు జీవితాన్ని అనుభవించారన్నారు. నిజాం ప్రభుత్వాన్ని గడగడ లాడించిన వ్యక్తి కాళోజి అని తెలంగాణలో అక్షర జ్యోతిని వెలిగించాలన్న తపనతో ఆంధ్ర సారస్వత పరిషత్తుని స్థాపించిన గొప్ప వ్యక్తి అని అన్నారు.అందరి గోడవని నా గొడవగా భావించి ఎదురించే తత్వాన్ని నేర్పిన గొప్ప మనసున్న వ్యక్తి కాళోజి నారాయణ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర విముక్తి కోసం పరితపించిన వ్యక్తి కలం నుండి జాలువారిన ప్రతి అక్షరం ఉద్యమస్ఫూర్తిని నింపిందని తెలిపారు. అన్యాయాన్ని ఎదిరించేవాడు నాకు నిజమైన ఆరాధ్యుడని , ఒక సిరా చుక్క లక్షల మెదళ్లకు కదలిక అని తన కవిత్వం ద్వారా చాటిన చెప్పిన గొప్ప వ్యక్తి అని, కాకతీయ యూనివర్శిటి గౌరవ డాక్టరేటుతో భారత ప్రభుత్వం పద్మవిభూషణ్ ఇచ్చి సత్కరించిందన్నారు. వారి యొక్క అడుగుజాడల్లో



నడవాలని విద్యార్థులకు సూచించారు.పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచపోటీ, వకృత్వ పోటీ, ఏకపాత్రాభినయం, క్విజ్ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతుల్ని అందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. నాగరాజు, సీనియర్ ఉపాధ్యాయులు డియస్. నాగేశ్వర రావు, బి.శోభన్, కె.శ్యామలమ్మ, బి.రవి, ఆర్.శ్యాంసుందర్ రావు,వి.రమేష్, ఎం. చందర్రావు, డి. వెంకటరమణ, హరియా, ఏఎన్ఎం సౌందర్య తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ కాంట్రాక్టు కార్మికుల సెఫ్టీని పట్టించుకోని అధికారులు



**రామకృష్ణాపూర్ సెప్టెంబర్ 9 నవభూమి:** వర్షాన్ని సైతం లెక్కచేయకుండా కార్మిక వాడల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు వారి రక్షణ విషయంలో సివిల్ అధికారులు పట్టించుకోవడం లేదని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్ మండిపడ్డారు. కార్మికుల కాలనీలను నిత్యం పారిశుద్ధ్య పనులను చేస్తు అధికారుల, కార్మికుల వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యాలను కాపాడడంలో కీలక పాత్ర సివిల్ కార్మికులు పోషిస్తున్నారని అన్నారు. కానీ కార్మికుల ఆరోగ్యాలను కాపాడటంలో వారికి రక్షణ కల్పించడంలో సివిల్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. కార్మికులకు ఏదైనా ఆరోగ్య సమస్యలు వచ్చి సింగరేణి ఏరియా ఆసుపత్రికి వెళ్లితే చిన్న గోలిమందులు ఇచ్చే పరిస్థితిలు కూడా లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి అనేక ఇబ్బందులు ఎదుర్కొని పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు రక్షణ విషయంలో కూడా సివిల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల కార్మికులు అనేక ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కార్మికుల రక్షణ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# గోపాల్రావుపేట్‌లో జిట్టా బాలకృష్ణరెడ్డికి నివాళి



**చొప్పదండి,సెప్టెంబర్ 9 (నవభూమి):** జిట్ట బాలకృష్ణరెడ్డి అకాల మరణం పట్ల చింతిస్తూ రామడుగు మండలం గోపాలరావుపేట్ లో సోమవారం కొవ్వొత్తులతో నివాళులర్పించారు. యువజన సంఘాల సమితి, జాతీయ యువజన అవార్డు గ్రహీత అలువాల విష్ణు అధ్వర్యంలో జాతీయ జెండా చౌరస్తా వద్ద ఈ కార్యక్రమం నిర్వహించారు. యువత సంక్షేమం కోసం, తెలంగాణ ఏర్పాటు కోసం తన ఆస్తులను కరిగించిన గొప్ప వ్యక్తి జీట్ట బాలకృష్ణారెడ్డి అని పలువురు యువజన నాయకులు పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అదిలాబాద్ నుంచి శ్రీకాకుళం వరకు అన్ని యువజన సంఘాలను ఏకం చేసి యువత సంక్షేమం కొరకు ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కొరకు చేసినటువంటి సేవలను కొనియాడారు. కార్యక్రమ%శీ%లో యువజన సంఘాల ప్రతినిధులు, యువకులు, మాజి ప్రజా ప్రతినిధులు, జిట్టా అభిమానులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు చాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించాలి: పోగుల లక్ష్మీ నారాయణ

**బూర్గంపాడు సెప్టెంబర్ 9 నవభూమి:** తెలంగాణ తల్లి వీరనారి, ఉద్యమమే ఊపిరిగా పేదల అభివృద్ధే ధ్యేయంగా ఎట్టిచాకిరి విముక్తిని పారద్రోలి, భూమి కోసం, భుక్తి కోసం పోరాడిన ధీశాలి రజక జాతి ఆణిముత్యం తల్లి చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని నేడు మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర రజక సంఘాల జేఏసీ యువజన అధ్యక్షుడు పోగుల లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. ఆయన పిలుపు మేరకు ప్రతి గ్రామంలో, మండలంలో, డివిజన్ లో, నియోజకవర్గంలో, పట్టణంలో, జిల్లా కేంద్రంలో మీమీ ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించాలని అన్నారు రేపు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్లో వెనుకబడిన తరగతుల విభాగం ఆధ్వర్యంలో జరుగు ఐలమ్మ వర్ధంతిని జిల్లాలో నివసిస్తున్న అటువంటి రజకులందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఐతం రాజుల ఉపేందర్, మొండికుంట గ్రామ రజకులు పాల్గొన్నారు

# కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో కాళోజీ జయంతి వేడుకలు

## కాళోజీ గొప్పతనాన్ని గురించి విద్యార్థులకు వివరించిన ప్రిన్సిపల్ చల్ల సునీత



**కాటారం,సెప్టెంబర్ 9 నవభూమి ప్రతినిధి:** కాటారం కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో కాళోజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ప్రిన్సిపల్ చల్ల సునీత,ఉపాధ్యాయులు,విద్యార్థులతో కలిసి కాళోజీ నారాయణరావు చిత్ర పటానికి పూలమాల వేసి గౌరవ వందనం చేసారు. అనంతరం కాళోజీ గొప్పదనాన్ని గురించి పుట్టుక నీది చావు నీది బతుకంతా దేశానిది అంటూ లక్షల మెదళ్లను కదిలించిన మహోన్నత వ్యక్తి ప్రజాకవి కాళోజీ అంటూ ప్రిన్సిపాల్ చల్ల సునీత విద్యార్థుల కు వివరించడం జరిగింది.ఈ కార్య క్రమంలో ప్రిన్సిపల్ చల్ల సునీత ఉపాధ్యాయురాలు సరిత,కవిత,విజయ, అరుణ, రాజమణి, నళిని, లక్ష్మి, సుజాత, శిరీష, మణిమాల, రాజేశ్వరి, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# లక్ష్మి దేవర ఆలయం వద్ద మహా అన్నప్రసాద వితరణ



**కాటారం,సెప్టెంబర్ 9 నవభూమి ప్రతినిధి:** కాటారం మండల కేంద్రం లోని గారెపల్లి గ్రామంలో గల లక్ష్మి దేవర ఆలయం వద్ద ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద సోమవారం గణపతి నవరాత్రి ఉత్సవాలలో మూడవ రోజులో బాగంగా గణపతికి భక్తులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం తోట సాత్విక - ప్రభాకర్ దంపతుల ఆద్వర్యంలో మండపం వద్ద మహా అన్నప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో వినాయక మిత్ర మండలి సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు, భజన మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి బ్రాహ్మణకుంట శిఖం భూమిపై కలెక్టర్‌కు ఫిర్యాదు: రీ సర్వేకు కలెక్టర్ ఆదేశం

**చొప్పదండి, సెప్టెంబర్ 9 (నవభూమి):** చొప్పదండి బ్రాహ్మణకుంట శిఖం భూమిని ఇరిగేషన్, రెవెన్యూఅధికారులు కలిసి రీ సర్వే చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. శిఖంలో 6 ఎకరాలకు పట్టా ఎలా ఇచ్చారో ఎంక్వయిరీ చేసి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. బ్రాహ్మణకుంట (చెరువు) శిఖం భూమిని కబ్జా నుండి కాపాడాలని, చెరువు శిఖంలో 6 ఎకరాల భూమికి అక్రమంగా ఇచ్చిన పట్టాను రద్దు చేయాలని ఏ ఐ ఎఫ్ బి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ సోమవారం ప్రజావాణి లో ఫిర్యాదు చేశారు. ఈమేరకు స్పందించిన జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు



# భీమారం మండలం ప్రజావాణి విభాగం అధికారులకి వినాయక నిమజ్జనం ఏర్పాట్ల కోసం వినతి పత్రం అందజేత



**మంచిర్యాల జిల్లా భీమారం సెప్టెంబర్ 09 ( నవభూమి ):** భీమారం మండల కేంద్రంలోని భీమారం గ్రామ గణేష్ మండప నిర్వాహకులు భీమారం మండలం ప్రజావాణి విభాగం అధికారులకి వినాయక నిమజ్జనం ఏర్పాట్ల కోసం వినతి పత్రాన్ని అందజేశారు. ఈనెల బి16వబి తేదీన నిర్వహించే గణపతి నిమజ్జనం శోభయాత్ర కొరకు కొత్తగూడెం కొత్తచెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లలో భాగంగా గణపతి విగ్రహాలను నిమజ్జం చేసేందుకు క్రేన్ ఏర్పాటు చేయాలని, మరియు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసి పరిశుద్ధ నిర్వహణ కొరకు సిబ్బందిని ఏర్పాటు చేయాలని, మరియు విగ్రహాలను తాకకుండా విద్యుత్ తీగలు సవరించి చెట్ల కొమ్మలు తొలగించి నిమజ్జన శోభాయాత్రను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల్సిందిగా వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భీమారం గ్రామ గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు అయిటిపాముల ప్రవీణ్, వేముల ప్రణీత్ గౌడ్, పూసల రుద్రశర్మ, పూసల కిరన్య బాబు, కొత్తపోటు రంజిత్ రెడ్డి, పోటు నిశాంత్ రెడ్డి, కమ్మగొని సాయి తేజ, వీరగోని సాయిత్ పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగు భాషా దినోత్సవం





**కాటారం,సెప్టెంబర్ 9 నవభూమి ప్రతినిధి:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాటారంలో సోమవారం కవి కాలోజి జయంతి ని పురస్కరించుకుని తెలంగాణ భాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా ముందుగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు ఉమారాణి మాట్లాడుతూ.. కాలోజి నారాయణ రావు స్వాతంత్ర ఉద్యమంతో పాటుగా తెలంగాణ ఉద్యమం లోను తన రచనలతో ఉద్యమ కాంక్ష అందరిలో నింపాడని, తెలంగాణ యాస భాష కోసం పట్టు వదలని విక్రమార్కుడి లా పోరాటం చేశాడని,ఆయన జన్మదినాన్ని తెలంగాణ భాషా దినోత్సవంగా నిర్వహించడం మన అందరికి గర్వకారణం అని అన్నారు.పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు శకీల్ ఖాన్,రజిత, రాజునాయక్, సతీష్, సుజాత, విజయలక్ష్మి ,విద్యార్థులు పాల్గొన్నారు.

## వినాయక చందాను అందజేసిన రాగుల శంకర్





**జన్నారం,నవభూమి :-** పట్టణంలోని పలు కాలనీలలో ఏర్పాటుచేసిన వినాయక మండపాల నిర్వాహకులకు మాజీ సర్పంచ్,ఎంపిటిసి రాగుల శైలజ శంకర్ సోమవారం చందాను అందజేశారు. పాత పోన్కల్, గాంధీ నగర్ లలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల నిర్వాహకులకు రూ.1016 చొప్పున చందాను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో పూజలు జరుపుకోవాలని ప్రజలు సుఖశాంతులతో ఉండాలని అన్నారు. కార్యక్రమంలో ఐద్వా మహిళా సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షురాలు పోతు విజయశంకర్, నోముల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపీలపై ఐఎంఏ దాడులు ఆపాలి

### ములుగు జిల్లా గ్రామీణ వైద్యుల సంఘం






**వాజేడు సెప్టెంబర్ 09 నవభూమి:-** గ్రామీణ వైద్యులపై టీఎస్ ఎంసి ఐఎంఏ దాడులను ఆపాలని ములుగు జిల్లా గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టర్ ఆఫీస్ కు చేరుకొని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకరను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు వందల ఏళ్లుగా గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందిస్తూ గ్రామీణ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపీలపై టిఎస్ ఎంసీ దాడులు చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ప్రాథమిక వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపీలపై ఉద్దేశపూర్వకంగా దాడులు చేస్తూ గ్రామీణ వైద్యులను నకిలీ వైద్యులుగా ప్రచారం చేయడాన్ని గ్రామీణ వైద్యులు తప్పు పట్టారు. సాధారణ రోగం వచ్చిన అర్హత ఉన్న వైద్యుని వద్దకు వెళితే అవసరం లేని టెస్టులు చేసి వేలల్లో ఫీజులు తీసుకుంటున్న వారిని ప్రశ్నించకుండా, గ్రామీణ వైద్యులను ఇబ్బందుల పాలు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఆర్ఎంపీలకు పిఎంపిలకు ప్రభుత్వం శిక్షణ ఇచ్చి గుర్తిస్తామని మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో వాజేడు మండల ఆర్ఎంపీలు పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహణ



**నవభూమి ప్రతినిధి ఎల్బీనగర్-** శశాంక్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నవరాత్రి ఉత్సవాల నిర్వహణ అధ్యక్షులు రవితేజ మాట్లాడుతూ మొదటగా జరుపుకునే పండుగల లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు విగ్నేశ్వరుని పూజ చేసిన చో విఘ్నాలు తొలగి ఆయురారోగ్యంతో అష్ట ఐశ్వర్యాలను పొందుతారని తెలియజేశారు విగ్నేశ్వరుని ఆశీస్సులు మా కాలనీ ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను ప్రతి సంవత్సరం ఇదే తరహాలో ఈ ఉత్సవాలను ఇంత ఘనంగా జరుపు కుంటున్నాం ఇక్కడి ప్రజల ఆశీస్సులు అండదండలతో జరుపుకుంటున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఆనంద్ గణేష్ రోహిత్ క్రాంతి కోటేష్ రంజిత్ వంశీ మనోజ్ మధు వినయ్ నాని పద్మ వెంకటేష్ గౌతమ్ ఓ ఆర్ కె రణధీర్ రెడ్డి గౌతం బండి రెడ్డి అక్షర నేహ పాల్గొన్నారు

## ఆనంద్ బాగ్‌లోని శ్రీ బందర్ పోచమ్మ, దేవాలయ ధర్మకర్త పద్మారావు కన్నుమూత: నేడు అంత్యక్రియలు



**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని ఆనంద్ బాగ్ లో గల చారిత్రాత్మకమైన శ్రీ బందరు పోచమ్మ దేవాలయ ధర్మకర్త ఈ పద్మారావు ( 70 ) తీవ్రమైన అనారోగ్యంతో ఆదివారం సాయంత్రం ఆయన తృతీయ శ్వాస విడిచారు. ఆయనకు భార్య ,కుమారుడు, కూతురు ఉన్నారు. కుమారుడు ఈశ్వర్ ప్రసాద్ విదేశాల్లో నివసిస్తున్నారు. పద్మారావు శ్రీ బందర్ పోచమ్మ ఆలయ అభివృద్ధికి గత 50 ఏళ్లుగా విశిష్టమైన సేవలు అందించి ఆలయం అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. సుమారు పదేళ్ల క్రితం ఆయన శిరిడి సాయిబాబా దేవాలయం కూడా దాతల సహకారంతో పెద్ద ఎత్తున నిర్మించారు. పద్మారావు టి అంజయ్య ముఖ్యమంత్రి ఉన్న రోజుల్లో ఆయన క్రియాశీలక రాజకీయాల్లో చురుకుగా పాల్గొన్నారు. ముఖ్యమంత్రి అంజయ్యకు అత్యంత సన్నిహితుడిగా చాలా రోజులుగా కొనసాగారు. ఆ తర్వాత రాజకీయాలపై పెద్దగా ఆసక్తి చూపకుండా ఆయన ఆధ్యాత్మికత వైపు ఆయన అడుగులు వేసారు. ఈ క్రమంలోనే ఆనంద్ బాగ్ లోని శ్రీ బందర్ పోచమ్మ దేవాలయం తో పాటు, శ్రీ షిరిడి సాయిబాబా ఆలయాన్ని కూడా నిర్మించి ఆధ్యాత్మికమైన సేవలో ఉన్నారు. గత కొంతకాలంగా ఆయన తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతూ ఈనెల 8న ఆదివారం సాయంత్రం తుదిశ్వాస విడిచారు. పద్మారావు అంత్యక్రియలను ఈస్ట్ ఆనంద్ బాగ్ లోని స్మశాన వాటికలో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పద్మారావు మృతికి పలువురు నేతలు సంతాపం వ్యక్తం చేశారు

## గణనాథునికి పూజలు నిర్వహించిన అంబలి ఆంజనేయులు

**కుత్బుల్లాపూర్,నవభూమి:** మల్లంపేట్ లో ఏర్పాటు చేసిన వినాయకుడిని దర్శించుకొని పూజలు నిర్వహించిన బిజెపి నాయకులు అంబలి ఆంజనేయులు తదితరులు.



## ‘కలర్స్ ఆఫ్ జాఫ్నా’ క్యాంపెయిన్ పిఏటిఏ గోల్డ్ అవార్డు గెలుచుకున్న శ్రీలంక ఎయిర్‌లైన్స్




**హైదరాబాద్, 09 సెప్టెంబర్ ( నవభూమి):** శ్రీలంక ఎయిర్‌లైన్స్ 28 ఆగస్టు 2024న బ్యాంకాక్‌లో జరిగిన పసిఫిక్ ఆసియా ట్రావెల్ అసోసియేషన్ (పిఏటిఏ) గోల్డ్ అవార్డ్స్ 2024లో "మార్కెటింగ్-క్యారియర్" విభాగంలో గోల్డ్ అవార్డును అందుకుంది, దాని మార్కెటింగ్ ప్రపంచ ఆకర్షణను పునరుద్ఘాటించింది. కమ్యూనికేషన్ ప్రయత్నాలు. "కలర్స్ ఆఫ్ జాఫ్నా" అనే ప్రచారం, ద్వీపం యొక్క శక్తివంతమైన ఉత్తరాన్ని ప్రత్యేకంగా గుర్తించడానికి ఏదైనా శ్రీలంక సంస్థ చేసిన మొదటి మార్కెటింగ్ ప్రచారం. ఇటీవల ఆసియాలో అత్యంత తక్కువగా అంచనా వేయబడిన ప్రదేశాలలో ఒకటిగా జాఫ్నాను సీఎన్ఎన్ పేర్కొనడంతో ప్రచారం యొక్క సమయస్ఫూర్తి మరింత పునరుద్ధరించబడింది. ఈ సంవత్సరం, పిఏటిఏ ప్రపంచవ్యాప్తంగా ఉన్న 100 కంటే ఎక్కువ ఎంట్రీలలో 24 ట్రావెల్ టూరిజం ఎంటిటీలను సత్కరించింది, 23 మంది పరిశ్రమ నిపుణుల బృందంచే నిర్ణయించబడింది. ఎయిర్‌లైన్ చరిత్రలో అత్యంత విజయవంతమైన ప్రచారాలలో ఒకటి, 'కలర్స్ ఆఫ్ జాఫ్నా' సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో 500,000 ఎంగేజ్‌మెంట్‌లతో 14,000,000కి పైగా చేరువైంది. శ్రీలంక ఎయిర్‌లైన్స్, మార్కెటింగ్ హెడ్, సమిందా పెరెరా మాట్లాడుతూ, "మా మేనేజ్‌మెంట్, మా విలువైన భాగస్వాములు మరియు నా బృందం మాకు అందించిన ప్రోత్సాహం మరియు మద్దతుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను, వారు లేకుండా ఇది ఎప్పటికీ సాధ్యం కాదు. కాలానుగుణంగా, మేము శ్రీలంకను కొత్త దృక్కోణాలలో ప్రదర్శించడానికి ప్రయత్నించాము మా ప్రయత్నాలను పరిశ్రమ సోదరులు మరియు ప్రయాణికులు ఒకే విధంగా గుర్తించారని ధృవీకరించడం మాకు చాలా ఆనందాన్ని ఇస్తుంది. 'కలర్స్ ఆఫ్ జాఫ్నా' అనే ప్రచార శీర్షికకు నిజం చేస్తూ, విజువల్స్ - ఇమేజరీ మరియు వీడియోగ్రఫీ రెండూ - జాఫ్నాను నిర్వచించే అనేక రంగులను హైలైట్ చేస్తాయి. దాని వాటర్‌ఫ్రంట్‌లు మరియు చారిత్రాత్మక కోట నుండి రంగురంగుల ఆలయ ఇంటీరియర్స్, ఉత్సవాలు వంటకాల వరకు, దృశ్యమాన టోనాలిటీ నగరం యొక్క కొత్తదనం, ఉత్సాహం చైతన్యాన్ని సంగ్రహించే విభిన్నమైన ఇంకా అద్భుతమైన రంగులను నొక్కి చెబుతుంది. ఈ వీడియో రిథమిక్ సౌండ్‌ట్రాక్‌తో మెరుగుపరచబడింది, టెంపోలు నగరం యొక్క సహజమైన ఆటుపోట్లు ప్రవాహాన్ని ప్రతిబింబిస్తాయి - దాని ఉత్సవాల ప్రశాంతత శక్తివంతమైన శక్తి మధ్య చక్కటి వ్యత్యాసం. ప్రమోషనల్ డ్రైవ్‌ను పూర్తి చేస్తూ, ఎయిర్‌లైన్స్ లీజర్ ఆర్మ్ అయిన శ్రీలంకన్ హాలిడేస్, జాఫ్నాలోని ఉత్తమమైన వాటిని ప్రదర్శించే హాలిడే ప్యాకేజీల శ్రేణిని పరిచయం చేసింది, జెట్ వింగ్ హొటల్స్ ప్రత్యేక హాస్పిటాలిటీ భాగస్వామిగా ఉంది. ముఖ్యంగా, జెట్వింగ్ హొటల్స్ ప్రతిష్టాత్మకమైన "క్లైమేట్ చేంజ్ ఇనిషియేటివ్" విభాగంలో గౌరవించబడిన శ్రీలంక నుండి ఇతర పి ఎ టి ఎ అవార్డు గ్రహీత.

## దివ్యాంగుల బస్సు పాస్ మేళ

**ఎర్రుపాలెం,నవభూమి, సెప్టెంబర్ 9:** మండల పరిధిలోని ఇనుగాలి గ్రామ పంచాయతీ కార్యాలయం లో గ్రామంలోని దివ్యాంగు లకు రాయితీతో కూడిన బస్సు పాసులను మధిర ఆర్టీసీ డిపో మేనేజర్ డి శంకర్రావు ఆధ్వర్యంలో సోమవారం అందించారు. గ్రామ కార్యదర్శి రాజ్యలక్ష్మి,మండల దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు కోట వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో దివ్యాంగుల బస్సు పాస్ క్యాంప్ గ్రామంలో నిర్వహించారు.ఈ క్యాంప్ లో 20 మంది దివ్యాంగులకు 50% రాయితీతో కూడిన బస్సు పాసులు అందించారు.